



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
నవంబరు 8, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## ఫీజు రీయింబర్స్‌మెంట్ చర్చలు సఫలం

కాలేజీల బంద్ విరమణ

ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి కోమటిరెడ్డి చర్చలతో సానుకూల పరిణామం

నిరసన కార్యక్రమాలు రద్దు





## వికారాబాద్ జిల్లా ఫ్యాక్టరీలో పేలుడు.. ఒకరి మృతి

## రష్యా సైన్యంలో 44 మంది భారతీయులు



# కేటీఆర్-కిషన్‌రెడ్డి బ్యాడ్ బ్రదర్స్

హైదరాబాద్ అభివృద్ధికి అడ్డుగోడలు: సీఎం రేవంత్.. ఒక్క ఓటు కాంగ్రెస్‌కు.. నగరాన్ని మార్చే బాధ్యత నాకే"

'బ్యాడ్ బ్రదర్స్' అడ్డంకులే నగర వెనుకబాటుకు కారణం

కాళేశ్వరం, మెట్రో, హైడ్రా-ఈగల్.. ప్రతీ విఫలతకు బీఆర్ఎస్-బీజేపీనే బాధ్యులు

75% హిందువులు బీజేపీకి ఓటు వేయాలి అంటారా? ప్రజల తీర్పే సమాధానం"

**హైదరాబాద్ అభివృద్ధి ఆపింది ఆ ఇద్దరే:సీఎం**



హైదరాబాద్ : హైదరాబాద్ నగర అభివృద్ధిని అడ్డుకుంటున్న ఇద్దరినే నేను 'బ్యాడ్ బ్రదర్స్' అంటున్నాను. 2004-14లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, 2014-2023 మధ్య బీఆర్ఎస్ పాలనలో ఏమీ జరగలేదని ప్రజలే తేల్చాలి. ఓఆర్ఆర్, విమానాశ్రయం, కృష్ణ-గోదావరి నీరు, ఐటీ-ఫార్మా విస్తరణ అన్నీ కాంగ్రెస్ పాలనలోనే వచ్చాయి," అని సీఎం వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పాలనలో కూల్చిన సచివాలయం, నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రగతిభవన్‌లతో ప్రజలకు ఏం ఉపయోగం? ఉద్యోగం వచ్చినా చెప్పండి. కాళేశ్వరం రూ.లక్ష కోట్ల ప్రాజెక్టు కూలిపోయింది. ఒక్క ఎకరాకూ నీరు ఇవ్వలేదు," అంటూ రేవంత్ విమర్శించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రతిపక్ష నాయకులపై గూఢచర్యం కోసం వాడారు. కేటీఆర్ కాలంలో నగరాన్ని గంజాయి, డ్రగ్స్ అడ్డాగా మార్చేశారు. పాఠశాలల దగ్గరే 'గంజాయి చాక్లెట్లు' అమ్మే పరిస్థితి వచ్చింది," అని ఆయన మండిపడ్డారు. ఓఆర్ఆర్ ప్రాజెక్టును పల్లీ, బఠానీల మాదిరిగా రూ.7.5 వేల కోట్లకే అమ్మేశారు. మెట్రో విస్తరణ, గోదావరి జలాలు, ఎలివేటెడ్ కారిడార్లు, ఫ్యూచర్ సిటీ, ఆర్ఆర్ఆర్- అన్ని అడ్డుపడుతున్నారు," అని రేవంత్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు అనుమతులు తెచ్చాం. కొత్తగూడెం ఎయిర్‌పోర్టు కోసం ప్రయత్నం జరుగుతోంది. 2034 వరకు ప్రజలు నమ్మితే, 2047 నాటికి తెలంగాణను దేశంలో నంబర్ వన్ రాష్ట్రంగా చేస్తాం," అని ఆయన ప్రకటించారు. కేటీఆర్ విలాస జీవితానికి కోట్ల రూపాయల విలువైన బాత్‌రూమ్ కట్టించుకున్నాడు. డ్రగ్స్ ముఠాలపై దర్యాప్తు ప్రారంభించగానే హైడ్రా, ఈగల్ ఆపేశారు. కాళేశ్వరంపై సీబీఐ ఎఫ్ఐఆర్ ఎందుకు లేదు? ఏమి దాచిపెడుతున్నారు?" అని రేవంత్ ప్రశ్నించారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునే వారిని 'బ్యాడ్ బ్రదర్స్' అంటాను. ఓటర్లకు నా పిలుపు స్పష్టం – ఒక్క ఓటు కాంగ్రెస్‌కు ఇస్తే నగరాన్ని మార్చి చూపిస్తా," అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలే మోసపోయారు. రూ.20 లక్షల కోట్ల బడ్జెట్ ఖర్చు చేసినా ఫలితం శూన్యం. కాళేశ్వరం కూలిపోయింది, మెట్రో విస్తరణే ఆగిపోయింది. హైడ్రా ప్రాజెక్టుపై కేసీఆర్-కేటీఆర్‌ల భయం ప్రజలకు స్పష్టమవుతోంది," అన్నారు. బీజేపీకి 75% హిందువులు ఓటు వేయాలని బండి సంజయ్ అంటున్నాడు. వాళ్లకు ఓటు రాకపోతే హిందువులంతా

(మిగతా 2వ పేజీలో)



## విద్య వ్యాపారం కాదు

### ప్రైవేట్ కాలేజీలకు సీఎం రేవంత్ కఠిన హెచ్చరిక

విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దు

బ్లాక్‌మెయిల్ చేస్తే ప్రభుత్వం ఊరుకోదు

ఏ పార్టీతో కలిసున్నారో మాకు తెలుసు : రేవంత్

హైదరాబాద్: ప్రైవేట్ కాలేజీలు తమాషాలు చేస్తే ప్రభుత్వం చేతులు కట్టుకుని చూడదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ,

(మిగతా 2వ పేజీలో)



## ఓటమి భయంతోనే రేవంత్ వెనక్కు: కేటీఆర్

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఫలితం 'రెఫరెండం కాదని' చెప్పడం ఓటమి భయమే

దమ్ముంటే 24 నెలల పాలన చూపించండి.. ప్రజల తీర్పు తీసుకోండి"

రేవంత్ అట్టర్ ఫ్లాప్ సీఎం.. పాలనకంటే బ్లాక్‌మెయిల్‌కే ఆసక్తి"

హైడ్రా దందాతో రేవంత్ ఢిల్లీకి మూటలు పంపుతున్నాడు"

గాడిద అరిస్తే తిరిగి అరవాల్సిన అవసరం లేదు" - కేటీఆర్ వ్యంగ్యం

**జూబ్లీహిల్స్ ఓటమి భయమే: కేటీఆర్**

హైదరాబాద్ :జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్‌కి ముందే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓటమిని అంగీకరించారని, అందుకే ఈ ఎన్నిక ఫలితాలు 'రెఫరెండం కావని' ముందే చెప్పారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి నిజంగా ధైర్యం ఉంటే, 24 నెలల పాలనలో చేసిన పనులు చూపించి ప్రజల తీర్పు కోరాలి. కానీ ఆయన ముందే వెనక్కు తగ్గిపోయారు," అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. శుక్రవారం వెంగళరావునగర్‌లో జరిగిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ, రేవంత్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇబ్బందులే పెరిగాయి. ఆరు గ్యారెంటీల (మిగతా 2వ పేజీలో)



## ఎన్నికల చోరీల ద్వారా మోదీ ప్రధాని అయ్యారు... ఈ విషయాన్ని జెన్ జీ యువతకు వివరిస్తా: రాహుల్ గాంధీ

నకిలీ ఓట్లు, నకిలీ ఫొటోలతో బీజేపీ మోసాలకు పాల్పడుతోందని విమర్శ

ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించడం లేదని ఆక్షేపణ

మోదీ, అమిత్ షా, ఈసీ కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని వ్యాఖ్య


నరేంద్ర మోదీ ఎన్నికల చోరీలతో ప్రధానమంత్రి పదవిలోకి వచ్చారంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ వ్యవస్థీకృతంగా ఎన్నికల చోరీలకు పాల్పడుతోందని, ఈ నిజాన్ని దేశ యువత (జెన్ జీ) ముందు ఆధారాలతో సహా ఉంచుతానని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన 'హెచ్-ఫైల్స్' మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, "మా దగ్గర చాలా ఆధారాలున్నాయి. ఈ ప్రక్రియను మేం కొనసాగిస్తాం. నరేంద్ర మోదీ ఎన్నికలను ఎలా దొంగిలించి ప్రధాని అయ్యారో జెన్ జీ

(మిగతా 2వ పేజీలో)

## ఓవర్‌లోడ్ లారీలకు కఠిన శిక్షలు ప్రభుత్వం సీరియస్!

పరిమితికి మించిన లోడ్‌తో తిరిగే లారీల పర్మిట్లు రద్దు దిశగా కసరత్తు

చేవెళ్ల ప్రమాదం తర్వాత ప్రభుత్వంపై పెరిగిన ఒత్తిడి



# పూర్తి వందేమాతరం అందరూ ఆలపించాలి: అమిత్‌షా

**దేశ ఐక్యతకు, సాంస్కృతిక చైతన్యానికి స్ఫూర్తి గేయం**

**"వందేమాతరం" స్వాతంత్ర్య పోరాటానికి మూలాధారం**

**భారతీయ జాతీయవాదానికి తొలి మంత్రమే ఈ గేయం**

**సంగీతం దేశ మేల్కొలుపు శక్తి - అమిత్ షా విశ్లేషణ**

**భవ్యమైన భవిష్యత్తు కోసం వందేమాతరం మంత్రం కావాలి**

**దేశమంతా పూర్తి గేయం ఆలపించాలి: కేంద్ర హోంమంత్రి**




న్యూఢిల్లీ, నవంబర్ 8: వందేమాతరం ఉత్సవాల సందర్భంగా దేశ ప్రజలంతా పూర్తి గేయాన్ని ఆలపించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. "వందేమాతరం కేవలం పాట కాదు, అది స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తి, దేశ ఐక్యతకు ప్రతీక," అని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఏడాది పాటు జరగబోయే ఉత్సవాల్లో దేశమంతా ఈ గేయాన్ని ఆలపించే కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. "ఇది స్వాతంత్ర్య సమరాన్ని ముందుకు నడిపించిన మహత్తర గీతం," అని ఆయన పేర్కొన్నారు. అమిత్ షా తన వెబ్‌సైట్‌లో ప్రచురించిన వ్యాసంలో, "వందేమాతరం అంటే ఒక ప్రార్థన, అది భారతీయ సాంస్కృతిక జాతీయతకు మొదటి ప్రకటన," అని బంకిమ్ చంద్ర చటర్జీ స్ఫూర్తిని గుర్తుచేశారు. "వందేమాతరం పాడినప్పుడు మన హృదయం దేశప్రేమతో నిండిపోతుంది. ఇది భారతదేశాన్ని మేల్కొలిపిన తొలి మంత్రం," అని ఆయన వివరించారు. పూర్తి గేయం మళ్లీ దేశమంతా ప్రతిధ్వనించాలని, యువత ఈ గీతంలోని ఆత్మను గ్రహించాలని ఆయన పిలుపునిచ్చారు. "భారతదేశ చరిత్రలో ప్రతి సామాజిక, రాజకీయ ఉద్యమంలో సంగీతం, కళలు కీలక పాత్ర పోషించాయి," అని అమిత్ షా గుర్తుచేశారు. వందేమాతరం మహోన్నత జాతీయ గేయమని, దానిలో అపారమైన శక్తి ఉందని ఆయన అన్నారు. "ఈ గేయం ఎవరికైనా ఉత్సాహం నింపగలదు. మహాత్మా గాంధీ కూడా వందేమాతరం శక్తిని ప్రశంసించారు. అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసిన ఘనత ఈ గేయానిదే," అని ఆయన తెలిపారు. మహర్షి అరబిందో మాటలను ఉటంకిస్తూ, "భరతమాత పునర్జన్మకు వందేమాతరం ఒక మంత్రం," అని అమిత్ షా పేర్కొన్నారు. "వందేమాతరం గీతం గతాన్ని గుర్తు చేసుకోవడానికే పరిమితం కాకూడదు. భవ్యమైన భవిష్యత్తు నిర్మాణానికి ఇది స్ఫూర్తిగా నిలవాలి," అని ఆయన స్పష్టం చేశారు. 'వికసిత్ భారత్', 'ఆత్మనిర్భర్ భారత్' సంకల్పాలకు వందేమాతరమే ప్రేరణమని, దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు ఈ గీతాన్ని గర్వంగా ఆలపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఒక మంత్రం.. ఒక శక్తి.. ఒక స్ఫూర్తి

ఢిల్లీలో ఆయన శుక్రవారం స్మారకోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పోస్టల్ స్టాంప్, నాణెం విడుదల చేసి, సామూహిక గేయాలాపనలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ, "వందేమాతరం ప్రతి భారతీయుడి హృదయంలోని భావాలను ప్రతిబింబించింది. కానీ 1937లో గేయంలోని ముఖ్యమైన చరణాలను తొలగించడం దురదృష్టకరం. ఆ గాయమే దేశ విభజనకు బీజం వేసింది" అని ఆవేదన వ్యక్తంచేశారు. "ఆ ఆలోచనా విధానం ఈనాటికీ దేశానికి సవాలు విసురుతోంది. యువత ఈ నిజం తెలుసుకోవాలి" అని పిలుపునిచ్చారు. "మన జాతీయ గేయం సమకాలీనత కోల్పోలేదు. నూతన భారతదేశం సేవా స్ఫూర్తితోపాటు రక్షణలోనూ ముందుంది" అని ప్రధాని వివరించారు. "దేశ భద్రతకు ముప్పు తెచ్చే ముష్కరులను అంతం చేయగల సామర్థ్యం మనకుంది. అవసరమైతే మనం దుర్గామాతగా మారగలం" అని స్పష్టం చేశారు. "ముష్కరులు మన వైపు కన్నెత్తి చూసినా వారిని ప్రాణాలతో వదిలిపెట్టమని హెచ్చరించారు." మోదీ మాట్లాడుతూ, "భారతదేశం విజ్ఞానం, సాంకేతికత ఆధారంగా కొత్త స్వర్ణయుగం వైపు పరుగులు తీస్తోంది. బంకించంద్ర చటర్జీ వందేమాతరం రచించిన కాలంలో మన దేశం విదేశీ దోపిడీ, వలస పాలనతో దెబ్బతిన్నది. కానీ ఆయన ఇచ్చిన పిలుపు 'మళ్లీ ఆ స్వర్ణయుగంలోకి ప్రవేశిద్దాం' అన్న ఆశయంతో ఉంది" అన్నారు. "బ్రిటిష్ పాలకులు భారత్‌ను వెనుకబడిన దేశంగా చిత్రీకరించారు. కానీ వందేమాతరం ఆ అబద్ధాన్ని చెరిపేసింది. ఈ గేయం దేశాన్ని తల్లిగా ఆరాధించమని నేర్పింది. తల్లి బిడ్డను కాపాడినట్లు దేశం కూడా తన ప్రజలను రక్షించాలి అనే భావనను బోధించింది" అని ప్రధాని తెలిపారు. 'వందేమాతరం స్వప్నాన్ని సాకారం చేయడమే ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం" అని మోదీ స్పష్టం చేశారు. "2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం నిర్మాణం మన లక్ష్యం. ప్రతి విజయ క్షణంలో, ప్రతి సైనిక నినాదంలో వందేమాతరం ప్రతిధ్వనిస్తుంది" అన్నారు. "వన్ ర్యాంక్ వన్ పెన్షన్" పథకం 11 ఏళ్లు పూర్తయ్యాయని, ఉగ్రవాదం, నక్సలిజం, మావోయిస్టు తీవ్రవాదాన్ని ఓడించినప్పుడు మన సైన్యం వందేమాతరం నినదిస్తుందని గుర్తుచేశారు. వందేమాతరం స్మారకోత్సవాలు 2026 నవంబర్ 7 వరకు కొనసాగనున్నాయి. ఈ గేయాన్ని 1875 నవంబర్ 7న అక్షయ నవమి సందర్భంగా బంకించంద్ర చటర్జీ రచించారు. తరువాత ఆయన రాసిన ఆనంద్‌మఠ్ నవలలో ఈ గేయాన్ని చేర్చారు.



## ఎన్నికల చోరీల ద్వారా మోదీ ప్రధాని అయ్యారు: రాహుల్

**నకిలీ ఓట్లు, నకిలీ ఫొటోలతో బీజేపీ మోసాలకు పాల్పడుతోందని విమర్శ**

**ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించడం లేదని ఆక్షేపణ**

**మోదీ, అమిత్ షా, ఈసీ కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని వ్యాఖ్య**



నరేంద్ర మోదీ ఎన్నికల చోరీలతో ప్రధానమంత్రి పదవిలోకి వచ్చారంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ వ్యవస్థీకృతంగా ఎన్నికల చోరీలకు పాల్పడుతోందని, ఈ నిజాన్ని దేశ యువత (జెన్ జీ) ముందు ఆధారాలతో సహా ఉంచుతానని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన 'హెచ్-ఫైల్స్' మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, "మా దగ్గర చాలా ఆధారాలున్నాయి. ఈ ప్రక్రియను మేం కొనసాగిస్తాం. నరేంద్ర మోదీ ఎన్నికలను ఎలా దొంగిలించి ప్రధాని అయ్యారో జెన్ జీ యువతకు స్పష్టంగా వివరిస్తాం. బీజేపీ ఎన్నికలను దొంగిలిస్తోంది. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు" అని తీవ్రంగా విమర్శించారు. నకిలీ ఓట్లు, ఓటర్ల జాబితాలో నకిలీ ఫొటోలు వంటి అంశాలపై తాను చేసిన ఆరోపణలకు ఎన్నికల సంఘం (ఈసీ) నుంచి ఎలాంటి స్పందన రాలేదని రాహుల్ అన్నారు. బీజేపీ ఈసీని వెనకేసుకొస్తోందని, కానీ తాము చేసిన ఆరోపణలను మాత్రం ఖండించడం లేదని ఆయన పేర్కొన్నారు. తాము చూపుతున్న ఆధారాలన్నీ ఈసీ నుంచి సేకరించినవే అని తెలిపారు. ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన లారిస్సా నెరీ అనే మహిళ ఫొటోను చేర్చడం ఒక చిన్న ఉదాహరణ మాత్రమేనని రాహుల్ అన్నారు. "అసలు సమస్య నరేంద్ర మోదీ, అమిత్ షా, ఎన్నికల సంఘం కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తుండటం. ఒకే వ్యక్తి బహుళ ఓట్లు వేయడం, ఒకే బూత్‌లో ఒక మహిళకు 200 ఫొటోలు ఉండటం వంటివి జరుగుతున్నాయి. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, గుజరాత్‌లలో ఇది జరిగింది. ఇప్పుడు బీహార్‌లోనూ అదే చేయబోతున్నారు" అని రాహుల్ ఆరోపించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో బ్రెజిల్ మహిళ లారిస్సా నెరీ కూడా ఒక వీడియో ద్వారా స్పందించారు. "భారత్‌లో ఎన్నికల కోసం ఎవరో నా పాత ఫొటోను వాడుకుంటున్నారు. అది నేను 18-20 ఏళ్ల వయసులో ఉన్నప్పటి ఫొటో. నన్ను భారతీయురాలిగా చూపి ప్రజలను మోసం చేస్తున్నారు" అని ఆమె తన వీడియోలో పేర్కొన్నారు.

## ఓవర్‌లోడ్ లారీలకు కఠిన శిక్షలు : ప్రభుత్వం సీరియస్!

**పరిమితికి మించిన లోడ్‌తో తిరిగే లారీల పర్మిట్లు రద్దు దిశగా కసరత్తు**

**గనులు-రవాణాశాఖల సంయుక్త చర్యలతోనే నియంత్రణ సాధ్యం**

**చేవెళ్ల ప్రమాదం తర్వాత ప్రభుత్వంపై పెరిగిన ఒత్తిడి**

**ఓవర్‌లోడ్ లారీలకు భారీ ఫైన్, లైసెన్స్ రద్దు యోచన**

**రీచ్‌ల్లోనే మొదలవుతున్న అక్రమాలు, పర్యవేక్షణ లోపాలు బహిర్గతం**



హైదరాబాద్: చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ప్రభుత్వం కళ్లను తెరిపించింది. పరిమితికి మించిన లోడ్‌తో తిరిగే లారీల అల్లర్లు అరికట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఓవర్‌లోడ్ టిప్పర్ కారణంగానే చేవెళ్ల ఘటన జరిగిందని అధికారులు గుర్తించడంతో, ఈసారి కఠిన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పరిమితికి మించి సరుకు మోసే లారీలపై కఠిన చర్యలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఓవర్‌లోడ్‌తో పట్టుబడిన ట్రక్కులను సీజ్ చేసి యజమానులకు భారీ జరిమానాలు, డ్రైవర్ లైసెన్స్ రద్దు వంటి చర్యలు చేపట్టే యోచనలో ఉంది. అదే తప్పు పునరావృతమైతే ఆయా వాహనాల పర్మిట్లు రద్దు చేసి, భవిష్యత్తులో ఇసుక, సిమెంట్, కంకర తరలించేందుకు వీలు లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన. ఈ చర్యల విజయవంతం గనుల శాఖ, రవాణాశాఖల సమన్వయంపై ఆధారపడి ఉంటుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ట్రక్కుల్లో సరుకు నింపే దశ నుంచే బరువు పరిమితులను కచ్చితంగా అమలు చేయాలి. ఓవర్‌లోడ్ ట్రక్కులు రోడ్ల మీదకు వస్తే, నిర్వాహకులకు భయం పుట్టించే స్థాయిలో కఠిన చర్యలు తీసుకోవాలని ఆలోచన కొనసాగుతోంది. ఇప్పటివరకూ ఉన్న నియమాలు కాగితాలపైనే మిగిలిపోయాయి. అధికారుల నిర్లక్ష్యం, అవినీతితో ఓవర్‌లోడ్ వాహనాలు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. అందుకే ఈసారి వ్యవస్థలోనే భయాన్ని సృష్టించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఓవర్‌లోడ్ లారీలు రోడ్డెక్కితే, వాటికి అనుమతిచ్చిన సంబంధిత సిబ్బందిపైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు. ఇసుక రీచ్‌ల నుంచే అక్రమాలు మొదలవుతున్నాయని అధికార వర్గాలు అంగీకరిస్తున్నాయి. వే బిల్లుల్లో చూపించే పరిమాణం, వాస్తవంగా ట్రక్కులో నింపే ఇసుక పరిమాణం వేరుగా ఉంటోందని చెబుతున్నారు. రీచ్ నిర్వాహకులు, ప్రభుత్వ సిబ్బంది, ప్రైవేట్ మాఫియా కలసి అక్రమాలను కొనసాగిస్తున్నారు. రవాణాశాఖ తగిన తనిఖీ సాధనాలు లేకపోవడం కూడా పెద్ద అడ్డంకిగా మారింది.



## రష్యా సైన్యంలో 44 మంది భారతీయులు

న్యూఢిల్లీ: ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో పోరాడుతున్న రష్యా సైన్యంలో 44 మంది భారతీయులు పని చేస్తున్నారని భారత విదేశాంగ శాఖ శుక్రవారం వెల్లడించింది. 'వీలైనంత త్వరగా సైన్యం నుంచి భారతీయులను విడుదల చేయాలని రష్యా అధికారులను కోరాం. ప్రాణాంతకమైన, ప్రమాదకరమైన ఇలాంటి సైనిక ఉద్యోగాల్లో చేరొద్దని భారతీయులకు విజ్ఞప్తి చేస్తున్నాం' అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మీడియా సమావేశంలో తెలిపారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ చర్చలు సఫలం

హైదరాబాద్: ప్రైవేట్ కాలేజీల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రభుత్వంతో జరిగిన చర్చలు ఫలప్రదంగా ముగిశాయి. దీంతో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల బంద్ ఎట్టకేలకు విరమించబడింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం కాలేజీ యాజమాన్యాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో సమస్య పరిష్కార దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో, ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాల సమాఖ్య (ఫతి) బంద్‌ను విరమిస్తున్నట్టు ప్రకటించింది. సమాఖ్య నేతలు అన్ని నిరసన కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్టు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పూర్తిగా చెల్లించాలన్న డిమాండ్‌తో ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థలు ఈ నెల 3వ తేదీ నుండి ఆందోళన కొనసాగిస్తున్నాయి. మొత్తం రూ.1,500 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని సమాఖ్య కోరగా, ప్రభుత్వం ఇప్పటికే రూ.600 కోట్లు విడుదల చేసిందని, మరో రూ.600 కోట్లు నాలుగు రోజుల్లో విడుదల చేస్తామని తెలిపింది. మిగిలిన రూ.300 కోట్లు దశలవారీగా చెల్లిస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవస్థలో పారదర్శకత, సమయపాలన పెంచేందుకు ప్రభుత్వం ఇప్పటికే కమిటీని ఏర్పాటు చేసిందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. "ఆ కమిటీ నివేదిక త్వరితగతిన రానుంది. దాని ఆధారంగా అవసరమైన సంస్కరణలను చేపడతాం," అని భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రతినెలా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులలో కొంతమేర తప్పనిసరిగా విడుదల చేస్తామని ఆయన స్పష్టం చేశారు. విద్యాసంస్థల బకాయిల చెల్లింపులో ఆలస్యాలు ఇకపై రాకుండా చర్యలు తీసుకుంటామని కూడా హామీ ఇచ్చారు. సాంకేతిక విద్య కమిషనర్ దేవసేనపై ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు చేసిన విమర్శల విషయంలో అపార్థాలు తలెత్తాయని ఫతి అధ్యక్షుడు నిమ్మటూరి రమేశ్‌బాబు తెలిపారు. "మేము ఆమెపై ఎటువంటి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయలేదు. కొన్ని మీడియా సంస్థలు మా మాటలను తప్పుగా అర్థం చేసుకున్నాయి (సాక్షి కాదు)" అని ఉప ముఖ్యమంత్రికి వివరణ ఇచ్చారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల ఫతి సమాఖ్య సంతృప్తి వ్యక్తం చేసింది. "భట్టి విక్రమార్క గారి హామీలు మాకు విశ్వాసాన్ని కలిగించాయి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, మా బంద్ మరియు నిరసనలను తక్షణమే విరమిస్తున్నాం" అని సమాఖ్య నేతలు ప్రకటించారు.

## కేటీఆర్-కిషన్‌రెడ్డి బ్యాడ్ బ్రదర్స్

బీజేపీకి వ్యతిరేకమని అర్థమా?" అని ఆయన ప్రశ్నించారు. ఉపఎన్నికైనా సాధారణ ఎన్నికైనా, నా ప్రభుత్వ పనితీరుకే ప్రజలు తీర్పు ఇస్తారు. మేము మాట ఇచ్చిన ప్రతీ వాగ్దానాన్ని అమలు చేస్తున్నాం. రోజుకు 18 గంటలు పనిచేస్తున్నా. కమాండ్ కంట్రోల్ సెంటర్ మా తాతదా? ఇది ప్రజల సెంటర్," అని రేవంత్ అన్నారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్, బీజేపీ రెండింటినీ ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించండి. నగరాభివృద్ధికి కొత్త దశను ప్రారంభిద్దాం," అని సీఎం పిలుపునిచ్చారు.

## ఓటమి భయంతోనే రేవంత్ వెనక్కు: కేటీఆర్

పేరుతో ప్రతి వర్గాన్ని మోసం చేశారు," అన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ, దుర్యోధనుడిలా మాటలు మాట్లాడే రేవంత్ పాలనలో ఇప్పటి వరకు 162 మంది ఆటో డ్రైవర్లు, 700 మంది రైతులు ప్రాణాలు తీసుకున్నారు. విద్యార్థులు, యువకులు, రైతులు అందరూ మోసపోయారు. ఇలాంటి నాయకుడికి ఓటు వేయాలా?" అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో గెలిస్తే అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ చెబుతోంది. కానీ కంటోన్మెంట్ ఉపఎన్నికలో గెలిచాక ఒక్క రూపాయి అభివృద్ధి కూడా చేయలేదు," అని ఆయన మండిపడ్డారు. ఎన్టీఆర్ పేరుతో రాజకీయాలు చేసుకునే హక్కు కాంగ్రెస్‌కేలేదు" రేవంత్ ఇప్పుడు ఎన్టీఆర్ పేరును జపిస్తున్నాడు. కానీ కాంగ్రెస్ పార్టీకి ఎన్టీఆర్ పేరును ఎత్తే నైతిక హక్కే లేదు," అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో భారీ మెజారిటీతో గెలిచిన ఎన్టీఆర్‌ను పదవి నుంచి గద్దె దించిన చరిత్ర కాంగ్రెస్‌దే. శంషాబాద్ విమానాశ్రయానికి ఎన్టీఆర్ పేరు తొలగించి రాజీవ్ గాంధీ పేరు పెట్టింది. రేవంత్ గతంలో ఎన్టీఆర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేశారు. ఎన్టీఆర్ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పార్టీ స్థాపించారు. ఇప్పుడు ఆయన పేరుతో ఓట్లు అడగడం ఎన్టీఆర్ ఆత్మకే క్షోభ కలిగిస్తుంది," అని కేటీఆర్ మండిపడ్డారు. తమ హయాంలో ఖమ్మం, మోతీనగర్, కూకట్‌పల్లిలో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేశామని, జూబ్లీహిల్స్‌లో తమ అభ్యర్థి సునీత గెలిస్తే ఎన్టీఆర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కేటీఆర్ ఆరోపిస్తూ, హైడ్రా పేరుతో రియల్ ఎస్టేట్ కంపెనీలను బ్లాక్‌మెయిల్ చేసి రేవంత్ ఢిల్లీకి మూటలు పంపుతున్నాడు. నీకు నిజంగా సిగ్గుంటే, నీ ప్రభుత్వంలో ఉన్న మంత్రుల ఇళ్ల ముందు కూల్చివేతలు చేయి," అన్నారు. పొంగులేటి, వివేక్, పట్నం మహేందర్‌రెడ్డి, నీ సోదరుడి ఇళ్లు ముందు కూడా హైడ్రా వెళ్లి చర్యలు తీసుకుంటుందా? అరెకపూడి గాంధీ 11 ఎకరాలు కబ్జా చేసుకున్నా చర్యలు లేవు. హైడ్రా అరాచకం ఆగాలంటే కాంగ్రెస్‌ను పచ్చడి చేయాలి," అని ఆయన పిలుపునిచ్చారు.

## వీధి కుక్కల నియంత్రణపై 'సుప్రీం' సీరియస్: రాష్ట్రాలకు కఠిన ఆదేశాలు

రైల్వే స్టేషన్లు, ఆస్పత్రులు వంటి పబ్లిక్ ప్రదేశాల్లో వీధి కుక్కలు రాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. విద్యార్థులు, రోగులు, ప్రజల భద్రతను కాపాడటం ప్రభుత్వాల బాధ్యత" అని కోర్టు వ్యాఖ్యానించింది. సుప్రీం ఆదేశాల ప్రకారం ు రెండు వారాల్లోగా మున్సిపల్ అధికారులు కుక్కలు ఎక్కువగా ఉండే ప్రాంతాలు, భవనాలు, వసతి ప్రాంతాలను గుర్తించాలి. ఆ తర్వాత వాటిని స్టెరిలైజ్ చేసి రీలోకేట్ చేయాలని సూచించింది. "వీధి కుక్కలను అదే ప్రదేశాల్లో తిరిగి వదిలిపెట్టకూడదు. పబ్లిక్ ఏరియాల్లో అవి తిరగకుండా క్రమం తప్పని తనిఖీలు జరపాలి" అని కోర్టు ఆదేశించింది. వీధి కుక్కల నియంత్రణపై ఇప్పటికే సమర్పించిన అమికస్ క్యూరీ నివేదికను తప్పనిసరిగా అమలు చేయాలని సుప్రీం స్పష్టం చేసింది. ఈ నివేదికలో సూచించిన విధానాలు ు స్టెరిలైజేషన్, ఆశ్రయ కేంద్రాల ఏర్పాటు, ఆహార నియంత్రణ, మానవీయ రీలోకేషన్ వంటి చర్యలను తక్షణమే అమలు చేయాలని తెలిపింది. కోర్టు చివరగా హెచ్చరించింది ు "ఈ ఆదేశాలపై అఫిడవిట్ దాఖలు చేయకపోతే లేదా అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే, సంబంధిత అధికారులపై తీవ్ర చర్యలు తప్పవు" అని స్పష్టం చేసింది. ప్రజల ప్రాణాలు, భద్రతను కాపాడడం రాష్ట్ర ప్రభుత్వాల మొదటి కర్తవ్యమని జడ్జీలు వ్యాఖ్యానించారు.

# శ్రీ మల్లికార్జున భక్త సమాజం బ్రోచర్ ని ఆవిష్కరించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**శివ స్వాముల రాష్ట్ర అధ్యక్షుడు ముద్ద గాని సతీష్ కుమార్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో బ్రోచర్ ఆవిష్కరణ**

ఎల్బీనగర్, 7 నవంబర్ ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని సాహెబ్ నగర్ శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర శివ స్వాముల అధ్యక్షులు ముద్దగామి సతీష్ కుమార్ గౌడ్ శివ గురు స్వామి ఆధ్వర్యంలో శివ పూజ కార్యక్రమాలకు సంబంధించి శ్రీ మల్లికార్జున భక్త సమాజం బ్రోచర్ ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. శ్రీ మల్లికార్జున భక్త సమాజం నేతృత్వంలో శివమాల ధరించిన శివ స్వాములు 41 రోజుల పాటు శివ దీక్షలో పాటించాల్సిన నియమ నిబంధనలకు సంబంధించిన అనేక పూజా కార్యక్రమాలు బ్రోచర్ లో పొందపరచి ఆవిష్కరించినట్లు రాష్ట్ర శివ స్వాముల అధ్యక్షుడు సతీష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. శుక్రవారం జూబ్లీహిల్స్ లో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన వివరించారు. బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ చౌరస్తాలోని శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో శివాలయ ప్రాంగణంలో 41 రోజులపాటు శివ స్వాములకు అన్న ప్రసాద కార్యక్రమం తో పాటు శివ మాల ధరించిన భక్తులకు నియమ నిబంధనలను సైతం గురు స్వాములు వివరిస్తానని సతీష్ గురు స్వామి గుర్తు చేశారు.



# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సీఐటీయూ ఆధ్వర్యంలో కమిషనర్ కు వినతి**

మిర్యాలగూడ , నవంబర్ 7:-( వార్త మిర్రర్)

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికులకు అవసరమైన యూనిఫామ్, సబ్బులు, నూనె, చెప్పులు అందజేయాలన్నారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాలను కాపాడేందుకు ప్రతి రోజు బెల్లం ఇవ్వాలని కోరారు. నెలకొకసారి కార్మికులకు మెడికల్ చెకప్ లు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న పీఎఫ్ వెంటనే కార్మికుల ఖాతాలో జమ చేయాలన్నారు. ప్రతి శని, ఆదివారాల్లో ఒక పూట పని చేయించుకుంటున్నారని అలా కాకుండా సెలవు రోజు పూర్తిగా సెలవు ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్పందించిన కమిషనర్ శ్రీనివాస్ డిసెంబర్ 15 నాటికి ఎంఎల్ఏ, సబ్ కలెక్టర్ అధ్వర్యంలో మెటీరియల్ అందజేస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు



వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, ఎం సి పి ఐ యు రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకన్న, మోహన్, ఎల్లయ్య, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వందేమాతరం-తల్లీ నీకు వందనం 150 వ వార్షికోత్సవాలు...

**గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్...**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 7

వందే మాతరం అనే నినాదం భారత స్వాతంత్ర్య సమరానికి ప్రాణం పోసిన నినాదంగా నిలిచిందని, ఈ పదజాలం భారతీయుల హృదయాల్లో దేశభక్తి జ్యోతి రగిలించిందని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అన్నారు. పూర్తి గీతాన్ని ఆలపించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలో 150 సంవత్సరాల వందేమాతరం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వందే మాతరం పదం బంకిమ్ చంద్ర చటర్జీ రాసిన ఆనందమఠం నవలలో (1882) మొదట కనిపించిందని, మాతృభూమిని దేవతగా భావించి ఆమెకు అర్పించిన గీతమని, ఈ గీతం దేశమంతటా విస్తరించి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతీయుల్లో ఏకత్వం, త్యాగం, ధైర్యం పెంచిందని, బాల గంగాధర తిలక్, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్ర పాల్, అరవిందఘోష్ వంటి నేతలు ప్రతి సభలో "వందే మాతరం" నినాదాన్ని వినిపించేవారని, బ్రిటిష్ ప్రభుత్వం ఈ గీతాన్ని ప్రజలను ఉద్రేకపరిచే నినాదమని భావించి కొన్ని చోట్ల నిషేధించిందని అయినా ప్రజలు ధైర్యంగా పాడారని, 1905లో బంగాళ విభజన సమయంలో జరిగిన ఉద్యమంలో "వందే మాతరం" నినాదం ప్రధానంగా వినిపించి, ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపిందనని, ఇది క్రమంగా దేశవ్యాప్తంగా స్వాతంత్ర్యోద్యమానికి ప్రతీకగా మారింది. పాఠశాలలు, సమావేశాలు,



ఊరేగింపులలో ఈ గీతం వినిపించేదని, 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత "వందే మాతరం"ను జాతీయ గీతంగా ప్రకటించారని వందే మాతరం భారత స్వాతంత్ర్యోద్యమానికి హృదయధ్వని. ఇది ప్రజలలో దేశభక్తిని, ఏకతను, త్యాగస్ఫూర్తిని రగిలించి స్వాతంత్ర్యం సాధించడానికి స్ఫూర్తినిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, ఎద్దండి రమేష్, హన్మంతరావు, జియావుద్దీన్, శ్రీలత, నీరజ, నాగలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులను రోడ్డు పాలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 7:-( వార్త మిర్రర్) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం గేటు ముందు పుస్తకాలు పట్టుకొని చదువుతూ నిరసన తెలియజేయడం జరిగింది. అనంతర ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ గత వారం రోజులుగా డిగ్రీ పీజీబీ ఫార్మసీ బీటెక్ కాలేజీలు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కళాశాల యజమాన్యాల సమ్మెకు పోవడంతో ఎస్సీ ఎస్టీ బీసీ పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు రోడ్డుపాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ముందుకు పోవాలని విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలు సౌకర్యాలు ,స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వవలసిన ప్రభుత్వాలే విద్యార్థుల పైన కక్షగట్టి పేద మధ్యతరగతి విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ విద్యార్థులను చదువుకు దూరం చేయడం బాధాకరమన్నారు. పరీక్షల సమయంలో కళాశాలలో నడవకుండా సిలబస్ పూర్తి గాకుండా విద్యార్థులు ఏ విధంగా పాస్ అవుతారు పరీక్షలు ఏ విధంగా రాస్తారు అని ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచించి తక్షణమే బకాయిలో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి బడుగు బలహీన విద్యార్థుల చదువులు ముందుకు పోయే విధంగా ప్రభుత్వం ప్రవేట్ కళాశాల యజమాన్యాలతో చర్చలు చేయాలని అన్నారు. లేనిపక్షంలో విద్యార్థులు



సంవత్సరం చదువు వెనుకబడి ప్రమాదం ఉందని హెచ్చరించారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసేంతవరకు నిరంతరాయంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ జగన్ నాయక్ జగదీష్ వీరన్న ఎల్ హెచ్ పి ఎస్ రావూరి రవీందర్ ఎస్ఎఫ్ఐ నాయకులు బన్నీ సుభాష్ వెంకటేష్ చింటూ చంటి చరణ్ గోపి మహేష్ పాల్గొన్నారు

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 7

జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 07.11.2025, కార్తీక మాసం, శుక్ల పక్షం, శుక్రవారం విదియ పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేశారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు ప్రసన్న, మమత, లక్ష్మి, శ్వేత, రజని, దివ్య, కృష్ణ వేణి, పద్మ, నాగలక్ష్మి, గంగమ్మ, యశోద, అర్చకులు శ్రీ హరి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతిలో ఘనంగా సామూహిక వందేమాతరం గీతాలాపన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 7

వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం రాయికల్ పట్టణంలోని ప్రగతి విద్యాసంస్థలో సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. విద్యార్థినులు భరతమాత వేషధారణలో హాజరై, చేతుల్లో త్రివర్ణ పతాకాలను ఊపుతూ దేశభక్తి స్ఫూర్తిని ప్రతిబింబించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ వందేమాతరం మన జాతీయ గౌరవానికి ప్రతీక. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి, సమైక్యతా భావాలను పెంపొందిస్తాయి" అని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## మృతుని కుటుంబానికి అండగా మాజీ సర్పంచ్ రాములు

కల్వకుర్తి నవంబర్ 6 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి తోటపల్లి శ్రీను శుక్రవారం మరణించడం జరిగింది. మృతుడి విషయం తెలుసుకున్న జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ ,విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని భార్య అరుణ కు రూ"3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ చైర్మన్ కొమ్మగోని రవి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బాల మైసయ్య,నాయకులుగుమ్మకొండ భీమా భూపాల్, ముక్తాల బాల్ జంగయ,పెరుమాళ్ళ శ్రీశైలం, తోటపల్లి కృష్ణ, దార పాండు,డొక్కా బాలస్వామి, గుమ్మకొండ ప్రభాకర్, మొక్తాల చిన్న యాదయ్య, మొక్తాల పవన్, తోటపల్లి నర్సింహా, పాల్గొన్నారు



## పలు ప్రభుత్వ కార్యాలయంలో వందేమాతరం గేయాలపన

మిర్యాలగూడ నవంబర్ 7:- (వార్త మిర్రర్) వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్బంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అదేశానుసారం శుక్రవారం డివిజన్ లోని ప్రభుత్వ కార్యాలయాలు, జూనియర్ కాలేజిలు, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికొన్నత, ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీల్లో ఉదయం10 గంటలకు వందేమాతర గీతాన్ని అధికారులు, సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సామూహికంగా ఆలాపించారు. స్థానిక సబ్ కలెక్టరేట్ లో డిఎఓ శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్.సురేష్ కుమార్, మండల పరిషత్ లో ఎంపీడిఓ ఎం. శేషగిరిశర్మ, ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు కార్యాలయంలో సీడీపీఓ రేఖల మమత, మున్సిపాలిటీలో కమీషనర్ జి. శ్రీనివాస్, ఐసీడిఎస్ దామరచర్ల ప్రాజెక్ట్ లో సీడీపీఓ చంద్రకళ, జడ్పి బాలికొన్నత పాఠశాలలో హెచ్ఎం విజయకుమారి, ఎంఇఓ బాలునాయక్ ల ఆధ్వర్యంలో వందేమాతరం ఆలాపించారు. కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది, పాఠశాలల, అంగన్వాడీల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థి వికాస్ 2025 - విద్యా అభివృద్ధి, కెరీర్ మార్గదర్శక కార్యక్రమం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 7

విద్యార్థి వికాస్ 2025 – అకాడమిక్ సక్సెస్ ప్రోగ్రామ్ జగిత్యాల జిల్లా భీమరాం జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం రోజున విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జైనుద్దిన్ మొహమ్మద్ , (సర్టిఫిడ్ కెరీర్ ఎనాలిస్ట్ అండ్ కౌన్సిలర్ అఫ్ ఇంటర్నేషనల్ స్టడీస్) మార్గదర్శకత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో పరీక్షా సిద్ధత, లక్ష్య నిర్ధారణ, సమయపాలన, కెరీర్ అవగాహన వంటి అంశాలపై అవగాహన కలిగించడమే లక్ష్యంగా సాగింది. విద్యార్థులు ప్రేరణాత్మక ప్రసంగాలు, చర్చలు, కార్యకలాపాల ద్వారా బోర్డు పరీక్షలకు తగిన సన్నద్ధత సాధించే మార్గాలను నేర్చుకున్నారు. ఈ సందర్భంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భీమరాం ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్ , పాఠశాల శ్రేయోభిలాషి చెక్కపెల్లి రఘు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందించి, వారి భవిష్యత్తు పట్ల నమ్మకం పెంచుతాయి అని అభిప్రాయపడ్డారు. జైనుద్దిన్ మొహమ్మద్ విద్యార్థులకు తమ ఆసక్తులు, సామర్థ్యాలను గుర్తించి, సమర్థవంతమైన అధ్యయన పద్ధతులను అనుసరించడం ద్వారా పరీక్షల్లో విజయాన్ని సాధించడమే కాకుండా, సరైన కెరీర్ దిశను ఎంచుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమం అడ్వాన్స్డ్ సైకలాజికల్ సర్వీసెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఏపిఏ ఇండియా), సంస్థ దేశవ్యాప్తంగా విద్యార్థులకు కెరీర్ కౌన్సిలింగ్, మోటివేషన్, ఫ్యూచర్ ప్లానింగ్ రంగాలలో ప్రముఖ వేదికగా గుర్తింపు పొందిన, (www.nextgencareerguide.com) సంస్థ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.




## జాతీయస్థాయి తైక్వాండో క్రీడ రాష్ట్రజట్టులో మిర్యాలగూడకు చెందిన ఆరిజ్ అహ్మద్

మిర్యాలగూడ నవంబర్ 7:- (వార్త మిర్రర్) జాతీయ తైక్వాండో పోటీలకు మిర్యాలగూడ విద్యార్థి ఎంపికయ్యారు. నల్గొండ పట్టణంలో ఈనెల 3 నుంచి 5 వరకు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జిఎఫ్) తెలంగాణ రాష్ట్ర స్థాయి తైక్వాండో అండర్ 17 రాష్ట్రస్థాయి బాలుర ఎంపిక పోటీలు ఏఎంఆర్ పోలీస్ ఆడిటోరియంలో జరిగాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తెలంగాణ రాష్ట్ర తైక్వాండో జట్టు ఎంపిక చేశారు. మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ తనయుడు మొహమ్మద్ ఆరిజ్ అహ్మద్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపీక కావడంతో పాటు గోల్డ్ మెడల్ సాధించగా ఆరిజ్ ను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 25 నుండి డిసెంబర్ 2 వరకు ఆరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం ఇటానగర్ లో జరగనున్న జాతీయ స్థాయి ఎస్జిఎఫ్ తైక్వాండో ఛాంపియన్షిప్ లో తెలంగాణ రాష్ట్ర జట్టుసభ్యుడుగా ఆరిజ్ ప్రాతినిధ్యం వహించనున్నారు. కార్యక్రమం లోజిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి మొహమ్మద్ అక్బర్ అలీ, నల్గొండ టూ టౌన్ సిఐ సైదులు, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ ఎంవి.గోన రెడ్డి, ఎస్జిఎఫ్ రాష్ట్ర పరిశీలకుడు ఎం.ఈశ్వర్, నల్గొండ ఆర్గనైజింగ్ సెక్రటరీ దగ్గుపాటి విమల, ది టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ నల్గొండ డిస్ట్రిక్ట్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ యూనుస్ కమాల్,సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, శంభులింగం, నాగరాజు, రవీందర్, యుగేందర్, ఎండి అష్రఫ్ అహ్మద్, డిస్ట్రిక్ట్ కోశాధికారి అంబటి ప్రణీత్, టోర్నమెంట్ కోఆర్డినేటర్ మొహమ్మద్ నసీరుద్దీన్, కోచ్‌లు, మేనేజర్లు, టెక్నికల్ అధికారులు, పిడిలు, పీఈటీలు పాల్గొన్నారు.



## కొయ్యలగూడెం అయ్యప్పస్వామి సేవా ట్రస్ట్ నూతన కమిటీ ఎన్నిక

**- ఈనెల 12 నుండి మాల ధారణ స్వాములకు నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ కొయ్యలగూడెం ఆధ్వర్యం లో గత 9 సంవత్సరాల నుండి మాల ధరించే భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుంది అందులో భాగంగా 12/11/2025 నుండి నిత్య అన్నదాన కార్యక్రమం శ్రీ వరసిద్ధి వినాయక (వాయు మండలగణపతి)దేవాలయం,కొయ్యలగూడెం నందునిర్వహించబడును . ఈ యొక్క కార్యక్రమ నిర్వహణ కు నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగిందిఅధ్యక్షులు రవ్వ సంతోష్ కుమార్ కార్యనిర్వహ అధ్యక్షులు రచ్చ ఉపేందర్ ఉపాధ్యాక్షులు వనం రాఘవేంద్ర,సామిడి శ్రీనివాస్ రెడ్డి,పన్నాల శ్రీకాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వర్కాల శ్రావణ్ కుమార్ సహాయ కార్యదర్శి కలకొండా శ్రీనివాస్ అన్నదానం కార్యదర్శి ఏలే మురళి కోశాధికారి నల్లెంకీ శేకర్ గౌడ్,కార్యవర్గ సభ్యులు ఇప్ప లక్మణ్,భోగ సుధాకర్ ఎర్రగుంట శ్రీకాంత్,గట్టు హరి సుందర్,ఆకిటి నవీన్ రెడ్,రాపోలు సోమ శేకర్ ,వంగరి రవీందర్ తదితరులు ఎన్నిక కాబడ్డారు



## జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలిపే లక్ష్యంగా సిహెచ్ యాదయ్య ఇంటింటి ప్రచారం


వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా నవంబర్ 07 :జూబ్లీహిల్స్ నియోజకవర్గ%శీ% ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకుశుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపే లక్ష్యంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ%శీ% ఎల్లారెడ్డి గూడ డివిజన్ లో 282 బూత్ అధ్యక్షుడు కార్తీక్ కుమార్ యాదవ్‌తొ కలసి మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొనారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం నాయకులు, మహేశ్వరం మండలం బిసి సెల్ అధ్యక్షులు బొల్లు కుమార్ ఐ ఎన్ టి యు సి మహేశ్వరం అధ్యక్షులు నడికుడ శివ మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ ,మాణిక్యమగూడ మాజీ ఎంపీటీసీ వడ్డేముని దాసు, మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 7.

శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు బోగ రవికుమార్ ఆధ్వర్యంలో సనాత ధర్మ పరిరక్షణ ధ్యేయంగా ఏర్పడిన ఈ సమస్త వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ హైకోర్టు అడ్వకేట్ చెరుకుపల్లి రాజేష్ బాబు , కోరుట్లలో ఆదర్శనగర్ ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం బడును హెూలిస్టిక్ అక్యు థెరపిస్ట్ సాంబారి అశోక్ కుమార్ , ఈ రోజున 55మంది పేషంట్లకు చికిత్సనిర్వహించడం జరిగినది వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పురాణ కాలం నుండి వాడకంలో ఉన్న వైద్యం విధానం ఇందులో రోగి యొక్క నాడి పరీక్షించి అంతర్గ పంచ భౌతిక స్థితులను బ్యాలెన్స్ చేయడం శక్తి కేంద్రాలను నొక్కడం వల్ల సహాసిద్ధంగా వ్యాధుల నుండి ఉపాసనం పొందవచ్చు అన్నారు కోరుట్ల ప్రజలు మండల ప్రజలు కూడా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాం ప్రతి శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్ కోరుట్ల నిర్వహించు శిబిరన్ని ప్రముఖులు సందర్శన నిమిత్తము విచ్చేసిన విశ్వ వయో వృద్ధుల సంఘము అధ్యక్షులు కచర్ల శంకర్, మరియు గోడికే కిషన్ , సంస్థ నుండి చిరు సన్మానము చేయడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు బోగరవి కుమార్ చేతుల మీదుగా మరియు జిల్లా అధ్యక్షులు ముక్క దాము , ఉపాధ్యక్షులు సంపట మల్లయ్య ,మరియు కార్యదర్శి తుమ్మల పెల్లి మహేష్ , కోరుట్ల కాంసెన్సీ ఇన్చార్జ్ శ్రీ అదువల ప్రభాకర్ , మరియు శ్రీమతి ఎగుర్ల భాగ్యలక్ష్మి , ఎడెలి రాజారాం , పోలవరం పాల్గొన్నారు



## వివాహ వేడుకకు హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు డా.తనుగుల జితేందర్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 7 : భాగ్యనగరం లోని సుచిత్ర ఎల్.వి కన్వెన్షన్ లో శుక్రవారం జరిగిన కుర్తివాడ గ్రామానికి చెందిన రిపోర్టర్ మన్నే రవీందర్,లావణ్య కూతురు వివాహనికి టివైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా. తనుగుల జితేందర్ రావు హాజరై నూతన వధూవరులను శ్రీ వర్ష,శ్రీనివాస్ రావు ను ఆశీర్వదించారు. ఈసందర్బంగా మెదక్ జిల్లా, పాపన్నపేట మండల రిపోర్టర్లు..కిరణ్,మధుసూదన్,స్వామి, కృష్ణ,భాస్కర్ చారీ,లక్ష్మణ్, దయానంద్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణ సమస్యలపై బీజెపి నాయకుల రాస్తారోకో నిరసన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 7

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని వీధి కుక్కల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకి గురవుతున్నారని ప్రాణభయంతో ఆందోళన చెందుతున్నారని రోజురోజుకి కుక్కలు వేల సంఖ్యలో పెరగడం వలన పాదచారులను ముఖ్యంగా చిన్నపిల్లలను ఇటీవల పట్టణంలోని వివిధ వార్డులలో 35 మందికి పైగా కుక్క కాటుకు గురి అయినారు. ఈ కుక్కల వలన రేబిస్ వ్యాధులు సోకి పట్టణ ప్రజలు హాస్పిటల్ బాట పట్టాల్సి వస్తోందని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించకపోగా అధికారుల అలసత్వంతో పట్టణంలోని సమస్యలు ఎక్కడికి అక్కడే ఉన్నాయని ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారని మున్సిపల్ అధికారులకి విన్నవించినా స్పందన లేదని, అధికార పార్టీ నిర్లక్ష్యంతో ప్రజలకు రక్షణ లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాలనను గాలికి వదిలేయడంతో మున్సిపల్ అధికారుల అవగాహన లేమితో ప్రజల సమస్యలు ఎక్కడికి అక్కడే ఉన్నాయని పట్టణంలోని వివిధ వార్డుల సమస్యలను మున్సిపల్ అధికారుల ముందు ఉంచి భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు మున్సిపల్ ఆఫీస్ ముందు జగిత్యాల ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించి నిరసన తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాయికల్ పట్టణ బీజేపి అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులు కునారపు భూమేష్, బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు ఎల్లాగౌడ్, అల్లె నర్సయ్య, బీజేపి నాయకులు కల్లెడ ధర్మపురి, సామల్ల



సతీష్, బొడుగం శ్రీకాంత్, దాసరి రవి, అందె శంకర్, బూర్ల గోపి, శ్రీగద్దె సుమన్, మచ్చ శంకర్, మచ్చ గంగరాజం, వాసం నర్సయ్య, మామిడాల రాజేష్, కాయితి గంగాధర్, లచ్చన్న, పరాంకుశం వెంకటాద్రి, తాటిపాముల రాజశేఖర్, సాయి కుమార్, ఐటి సెల్ కన్వీనర్ కట్కం కిషోర్, కార్యకర్తలు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొనటం జరిగింది.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవంబర్ 07 వార్త మిర్రర్ నల్గొండ జిల్లా ప్రతినిధి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఎస్ఎల్ బి సి కాలనీ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం ఆమె యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి తరగతి గదులు,విద్యార్థులు ఉండేందుకు డార్మెట్రీ, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ తో సహా పూర్తి చేయాలని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్,కాంట్రాక్టర్ ల ను ఆదేశించారు .ఇందుకు పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని,అలాగే పనులు నాణ్యతతో ఉండాలని చెప్పారు. ప్రతి నెల పనులను పర్యవేక్షించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్జె.శ్రీనివాస్ ను ఆమె ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని పాఠశాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,కాంట్రాక్టర్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు .



# కట్లశేఖర్ రెడ్డి, సిద్దార్థ హాస్పిటల్ ఆధ్వర్యం లో ఉచిత మెగా వైద్య శిబిరం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్

:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, జన్మదిన శుభ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లోని ఇందిరానగర్అభయఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో కట్ల శేఖర్ రెడ్డి, సిద్ధార్థ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఇందిరానగర్ బస్తి ప్రజలకు, జనరల్ పిజిషన్, ఆర్థోపెడిక్, ఈ ఎన్ టి, డెంటల్, వంటి వైద్య నిపుణులతో ఉచిత వైద్య పరీక్షలునిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ వీ జగదీశ్వర్ గౌడ్, విచ్చేసి మెగా ఉచిత వైద్య కార్యక్రమాన్ని ప్రారంభించారు, జగదీశ్వర్ గౌడ్, కార్యక్రమాన్ని ఉద్దేశించి యువ నాయకులలో ఇలాంటి సేవా గుణం ఉండటం అభినందనీయం కాంగ్రెస్ పార్టీలో తనకు ఏలాంటి పదవులు లేనప్పటికీ తన సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నటువంటి యువ నాయకుడు కట్ల శేఖర్ రెడ్డి అంటూ వారి విశిష్ట సేవలను అభినందించారు.ఈ సందర్భంగా కట్ల శేఖర్ రెడ్డి, మాట్లాడుతూ.. పేద బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన వైద్యం అందించి, వైద్యం పట్ల అవగాహన కల్పించడం కోసం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది, అలాగే చందానగర్ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములై పేద బలహీన వర్గాలకు పోస్ట్ ఆఫీస్ స్కీముల పట్ల అవగాహన కల్పిస్తూ ఇందిరానగర్ బస్తీ ప్రజలకు తక్కువ మొత్తంలో పెద్ద లాభాలు ఉండే స్కీములను అర్థమయ్యేలా వివరిస్తూ వారి బాధ్యతను మాతో పాటు కలిసి సేవా గుణంతో ముందుకు వచ్చినటువంటి చందానగర్ పోస్ట్ ఆఫీస్ సిబ్బందికి, మదినగూడ సిద్ధార్థ హాస్పిటల్



వైద్య నిపుణులకు సిబ్బందికి, కృతజ్ఞతలు తెలిపారు, తదనంతరం ఇందిరానగర్ బస్తీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేయించి, విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా, వేడుకగా జరుపుకున్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డి, ఉరిటి వెంకట్రావు, శివరాత్రి యాదయ్య,యూత్ కాంగ్రెస్ చందానగర్ 110 డివిజన్ ప్రెసిడెంట్ మధు కుమార్, ఇందిరానగర్ బస్తీ వాసులు పాల్గొన్నారు..

# శబరిమల భక్తులకు గుడ్ న్యూస్ చెప్పిన దక్షిణ మధ్య రైల్వే

**శబరిమలైకు 60 ప్రత్యేక రైళ్లు**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 7.... శబరిమల వెళ్లే తెలుగు రాష్ట్రాల భక్తులకు దక్షిణ మధ్య రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది. 60 శబరిమల ప్రత్యేక రైళ్లు నడపనున్నారు. బుకింగ్స్ నవంబర్ 7 శుక్రవారం నుంచి ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యాయి. శబరిమల యాత్రికుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని, దక్షిణ మధ్య రైల్వే ఈ యాత్రా సీజన్లో 60 ప్రత్యేక రైళ్లను నడపనుంది. యాత్రికులు ముందుగానే టికెట్లు బుక్ చేసుకుని, తమ ప్రయాణాన్ని సౌకర్యవంతంగా ప్లాన్ చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి చేసింది.ఈ ప్రత్యేక రైళ్లు మచిలీపట్నం, నర్సాపురం, చర్లపల్లి నుంచి కొల్లాం వరకు నడుస్తాయి. రేణిగుంట, గూడూరు, గుంటూరు మార్గాల మీదగా నడవనున్నాయి. ఈ సేవలు నవంబర్ 2025 నుంచి జనవరి 2026 వరకు అందుబాటులో ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.రైలు నంబర్ 07107: (చర్లపల్లి నుంచి కొల్లాం వరకు) నవంబర్ 17, 24.. డిసెంబర్ 1,8,15,22,29.. జనవరి 5, 12, 19 తేదీల్లో చర్లపల్లి నుంచి బయలుదేరి.. మర్నాడు కొల్లాం చేరుకుంటాయి. పగిడిపల్లి, గుంటూరు, గూడూరు, రేణిగుంటలో ఆగుతాయి.రైలు నంబర్ 07108: (కొల్లాం నుంచి చర్లపల్లి వరకు) నవంబర్ 19, 26.. డిసెంబర్



3,10,17,24,31 తేదీల్లో.. జనవరి 7,14,21 తేదీల్లో కొల్లా నుంచి బయలుదేరి మర్నాడు చర్లపల్లి చేరుకుంటాయి.

# కార్మికుల హక్కులకై సిఐటియు రాజీలేని పోరాటం..

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 : బాలాపూర్ మండలం సిఐటియు జనరల్ బాడీ సమావేశం స్థానిక మంత్రాల చెరువు దగ్గర గల రైతు బజార్ లో సిఐటియు నాయకులు దాసరి బాబు అధ్యక్షతన నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రుద్ర కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం సిఐటియు కార్మిక సంఘం నిర్వహిస్తుందని తెలిపారు... సంఘటిత రంగం అసంఘటిత రంగం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రంగాలవారీగా సంఘాలను నిర్మించి కార్మికుల సమస్యలపై పాలకవర్గాలకు బలమైన ఉద్యమాల ద్వారా సిఐటియు గళాన్ని వినిపించి కార్మిక సమస్యలు పరిష్కారం కోసం ఎనలేని కృషి చేస్తుందన్నారు... రంగారెడ్డి జిల్లా సిఐటియు మహాసభలు కాటేదాన్ సిఐటియు కార్యాలయంలో ఈనెల10,11 తేదీన నిర్వహిస్తున్నామని పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు నూతన కమిటీని మరియు బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు కమిటీ



కన్వీనర్ గా దాసరి బాబు సభ్యులుగా యాదగిరి చారి కిషన్ వెంకయ్య విజయ్ రమేష్ మాధవరెడ్డి సత్యం మోహన్ వేణు సి హెచ్ యాదయ్య జగన్ భారతమ్మ గిరి ప్రభాకర్ అంజూర ధనుంజయభాగ్యలక్ష్మి ఇద్దరూ కో ఆప్షన్ సభ్యులతో కూడిన 20 మందితో మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు కమిటీ కన్వీనర్ గా శేఖర్ యాదవ్ కమిటీ సభ్యులుగా చిన్నబాబు శ్యామ్ కౌసల్య అనురాధ నరసింహ బాలరాజ్ ధనలక్ష్మి శ్రీను నిర్మల యాదగిరి ఇద్దరు కోఆప్షన్ సభ్యులతో కూడిన 13 మందితో బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 07( వార్త మిర్రర్ ) నారాయణపురం మండలం కేంద్రంలో స్థానిక వెంకటేశ్వర గార్డెన్ లో చౌటుప్పల్ మండలం మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊదరి రాకేష్ మాదిగ సోదరి కవిత వివాహ వేడుక జనగాం గ్రామానికి చెందిన గొందిగళ్ళ శ్రీకాంత్ తో జరిగింది.ఈ వివాహ వేడుకల్లో హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం మండలం పత్రిక విలేకరులు డాక్టర్ ఆర్.బి.రాములు,బోయ అనిల్,గోసుకొండ లింగయ్య,గొసుకొండ చంద్రయ్య, పాల్గొన్నారు.



వార్త మిర్రర్
శనివారం, నవంబరు 8, 2025



## కె ఎల్ ఆర్ ఆదేశాలతో వెంటనే బోర్వవెల్ మరమ్మత్తు

## గ్రామ ప్రజలకు తోడుగా బాల్ నింగని జంగయ్య

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా నవంబర్ 07 :

మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోగల బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ బాలాపూర్ లో గల బోర్ వెల్ గత రెండు నెలల నుంచి పనిచేయకపోవడంతో గ్రామ ప్రజలు నీటి కొరతతో ఇబ్బంది పడుతుండడం వల్ల ఈ యొక్క సమస్యను టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు 15వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ బాల్ నింగని జంగయ్య మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచెన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మరియు డి ఈ లతో మాట్లాడి ఆదేశించడంతో వెంటనే సిబ్బంది వచ్చి బోర్వెల్ ను మరమ్మత్తు చేయడం జరిగింది ఈ సందర్భంగా బస్తిలోని ప్రజలు కిచెన్నగారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ బాల్ నింగని జంగయ్య, మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారాగారి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరుడి శ్రీరాములు, కప్పాటి ఆంజనేయులు, పగడాల ఉమేష్ మరియు బస్తీ వాసులు పాల్గొన్నారు

## స్వీపర్ కూతురు చుక్క లతకు ఓయూ నుంచి డాక్టరేట్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 7...ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగం నుంచి ప్రొఫెసర్ సునంద పాండే పర్యవేక్షణలో "రీసెర్చ్ స్కాలర్స్ ఆస్పిరేషన్స్, జాబ్ అపోర్చునిటీస్ అండ్ ఎడ్యుకేషనల్ వేస్టేజీ- ఏ కంపరేటివ్ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ యూనివర్సిటీస్ ఇన్ ఇండియా" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను చుక్క లతకు ఓయూ పరీక్షల విభాగం డాక్టరేటును ప్రకటించింది. కరీంనగర్ ఉస్మాన్ పుర చెందిన చుక్క నరసయ్య పోచమ్మ , దంపతుల కూతురు లత. తల్లి గర్భంలో ఉండగానే లత తండ్రి నరసయ్య మరణించగా.. తల్లి పోచమ్మ స్వీపర్ గా పనిచేస్తూ లతను చదివించింది. తన తల్లి ఆశయం తో పాటు తన ఆకాంక్షల మేరకు చుక్క లత చిన్ననాటి నుంచి ఇష్టంతో కష్టపడి చదువుతూ నాలుగు పీజీ కోర్సులతోపాటు ఒక బిఈడి కోర్సును పూర్తి చేసి ఓయూ సోషియాలజీ విభాగం నుంచి పీహెచ్డీ కోర్సును కూడా పూర్తిచేసి డాక్టరేట్ ను సాధించింది. పీహెచ్డీ కోర్స్ చేస్తున్న క్రమంలోనే తన తల్లి క్యాన్సర్ బారిన పడి మరణించింది. అయినప్పటికీ అధైర్య పడకుండా మొక్కవోని దీక్షతో పరిశోధన పూర్తిచేసి చుక్క లత డాక్టరేట్ ను పొందింది. తన పరిశోధనకు సహకరించిన ఓయూ సోషియాలజీ విభాగం అధ్యాపకులు, ఇతర మిత్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తన డాక్టరేట్ ను తల్లిదండ్రులైన చుక్క నరసయ్య పోచమ్మలకు అంకితం ఇస్తున్నట్లు డాక్టర్ లత తెలిపారు.




## సంజాపూర్ దాడి కేసులో ఐదుగురు నిందితులు అరెస్ట్

## - సీఐ.నాగార్జున

కల్వకుర్తి నవంబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:-

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సంజాపూర్ లో ఈ నెల నవంబర్ 5 ఆ గ్రామానికి చెందిన గుర్రపు జంగయ్య, అతని భార్య అలివేలు, మరియు కుమారుడు పరమేష్లను హత్య చేయాలనే ఉద్దేశ్యంతో దాడి చేసిన ఆరు మందిలో ఐదుగురు నిందితులను పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి కల్వకుర్తి సీఐ బి. నాగార్జున ఆధ్వర్యంలో ప్రత్యేక బృందంగా పనిచేసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు పంపించడం జరిగింది. దాడికి పాల్పడిన నిందితులు వెల్దండ మండలం చెరుకూరు గ్రామానికి చెందిన 1. దొడ్ల శివ 2.దొడ్ల ప్రశాంత్.వెల్దండకు చెందిన 3.గంగాపురి రామకృష్ణ, 4. సుభాష్,5. గుండ్ల నరేశ్.వారి వద్ద నుండి రెండు మోటార్ బైకులు, ఐదు మొబైల్ ఫోన్లు, అలాగే దాడిలో ఉపయోగించిన కర్రలు, గొడ్డలి పారలను పోలీసులు సీజ్ చేశారు.ఈ కేసులో మరో నిందితుడు గుండ్లపల్లి వెంకటేష్ పరారీలో ఉన్నట్లు అతడి కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సీఐ నాగార్జున తెలియజేశారు.



## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం..

### చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా నవంబర్ 07 :

జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్లో జూబ్లిహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ చేయి గుర్తుపై ఓటు వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి రెహమత్ నగర్ ప్రజలు అత్యంత భారీ మెజారిటీ తో నవీన్ యాదవ్ ను మేము గెలిపించుకుంటాము ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, జెల్ల రమేశ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ బావోజు సిద్దేశ్వర చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూతడి సుధాకర్ ,కె. సురేష్, శ్యామ్,నయనా చారి, గిరి ముదిరాజ్, మసూద్, రాకేశ్, కృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 8వ ఐఎఫ్ఐపి ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎల్ ఓటి) సదస్సు ప్రారంభం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 7...ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ ఫెడరేషన్ ఫర్ ఇన్ఫర్మేషన్ ప్రాసెసింగ్ ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సదస్సు యొక్క ఎనిమిదవ ఎడిషన్ను ఉస్మానియా విశ్వవిద్యాలయం జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వరంగల్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఐ ఎఫ్ ఐ పి సంస్థ: ఐక్యరాజ్యసమితి మరియు ప్రపంచ సంస్థలచే గుర్తించబడిన, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్, సైన్సెస్లో ఐ ఎఫ్ ఐ పి ఒక ప్రముఖ ప్రపంచ సంస్థ. ఇది ఐదు ఖండాలలో 38కి పైగా దేశాల ఐటీ సొసైటీలకు ప్రాతినిధ్యం వహిస్తుంది, దాదాపు అర్ధ మిలియన్ (5 లక్షలకు పైగా) నిపుణులను సభ్యులుగా కలిగి ఉంది. 13 సాంకేతిక కమిటీలు మరియు 120కి పైగా వర్కింగ్ గ్రూపులతో, ఐ ఎఫ్ ఐ పి ఏటా సుమారు 100 అంతర్జాతీయ సదస్సులు మరియు ఈవెంట్లను నిర్వహిస్తుంది.సదస్సు ముఖ్యాంశాలు: 8వ ఐ ఎఫ్ ఐ పి, ఎల్ఓటీ సదస్సు నవంబర్ 6 నుండి 8, 2025 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం మరియు జేఎన్టీయూ హైదరాబాద్ క్యాంపస్లలో జరుగుతోంది. ఈ సంవత్సరం కార్యక్రమంలో 35 పరిశోధనా పత్రాల ప్రదర్శనలు, నాలుగు కీలక ఉపన్యాసాలు ఒక ప్యానెల్ చర్చ,మరియు మూడు ప్రీ-కాన్ఫరెన్స్ ట్యుటోరియల్స్ ఉన్నాయి.చారిత్రక మైలురాయి: 2018లో పోలాండ్లో ప్రారంభమైన ఈ సదస్సు సౌత్ ఆసియాలో (దక్షిణాసియాలో) జరగడం ఇదే మొదటిసారి. ఇది భారతదేశానికి, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి ఒక ముఖ్యమైన మైలురాయి.ప్రారంభోత్సవ వేడుకసదస్సు ప్రారంభోత్సవానికి యూనివర్సిటీ కోట్ డి'అజుర్ , ఫ్రాన్స్ నుండి ప్రొఫెసర్ ఫాబియన్ ఫెరరో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ వైస్-ఛాన్సలర్ సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం సభకు అధ్యక్షత వహించారు. జేఎన్టీయూ హైదరాబాద్ గౌరవ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్కుమార్ రెడ్డి, ఎన్ఐటి వరంగల్ గౌరవ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, మరియు యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఫ్లోరిడా, యూఎస్ఎ నుండి ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ కట్కూరి గౌరవ అతిథులుగా విచ్చేశారు.ప్రారంభోత్సవం సంప్రదాయ జ్యోతి ప్రజ్వలనతో మొదలైంది.ప్రొఫెసర్ పి. చంద్ర శేఖర్ (జనరల్ ఛైర్) స్వాగతోపన్యాసం చేస్తూ, వివిధ శాస్త్రీయ మరియు పారిశ్రామిక రంగాలలో ఎల్ ఓ టీ యొక్క పరివర్తనాత్మక పాత్రను నొక్కి చెప్పారు.ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ కట్కూరి మరియు ప్రొఫెసర్ శ్రీహరి రావు పాత్రి సదస్సు యొక్క ఇతివృత్తాలు, లక్ష్యాలు మరియు సాంకేతిక సెషన్ల గురించి వివరించారు.ప్రొఫెసర్ టి. కిషన్కుమార్ రెడ్డి ఎల్ ఓటి బీ -ఆధారిత సాంకేతికతలలో పరిశోధనలు చేయాలని ప్రోత్సహించగా, ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ప్రపంచవ్యాప్తంగా ప్రాముఖ్యత కలిగిన ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అభినందించారు.సమావేశ అధ్యక్షులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ వైస్-ఛాన్సలర్, సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం, ఓయూ 108 ఏళ్ల చరిత్రను పంచుకుంటూ, ఇ-హెల్త్, స్మార్ట్ మొబిలిటీ, వ్యవసాయం వంటి రంగాలలో ఎల్ ఓటి-ఆధారిత పరిష్కారాలను అవలంబించడంలో సంస్థ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు.ముఖ్య అతిథి ప్రొఫెసర్ ఫాబియన్ ఫెరరో నిర్వాహకులను అభినందించారు. అంతిమ వినియోగదారులకు నిజమైన విలువను అందించడానికి ఎల్ ఓటి అమలులో సైబర్ సెక్యూరిటీ, గోప్యత, సామాజిక ప్రభావానికి ప్రాధాన్యత ఇవ్వాలని నొక్కి చెప్పారు.సదస్సు ప్రారంభం ఈ ప్రారంభ వేడుకలో వైస్-ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. మంగు, వివిధ విభాగాల అధిపతులు, ఫ్యాకల్టీ సభ్యులు, దేశం నలుమూలల నుండి వచ్చిన పరిశోధక పండితులు, భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు మరియు ఆన్లైన్లో పాల్గొన్న అంతర్జాతీయ ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రముఖులకు సన్మానాలతో వేడుక ముగిసింది.సాంకేతిక చర్చలు ప్రొఫెసర్ ఫాబియన్ ఫెరరో యొక్క మొదటి ముఖ్య ఉపన్యాసంతో ప్రారంభమయ్యాయి. ఆయన ప్రసంగిస్తూ మారుమూల ప్రాంతాల్లో ఎల్ ఓ టి కనెక్టివిటీ గురించి వివరించారు. దీని తర్వాత, సైయంట్ వ్యవస్థాపక చైర్మన్ అండ్ బోర్డు సభ్యులు బి. వి. ఆర్. మోహన్ రెడ్డి రెండవ ముఖ్య ఉపన్యాసాన్ని అందించారు.పేపర్ ప్రెజెంటేషన్లు మరియు ప్యానెల్ చర్చలు నవంబర్ 7 మరియు 8 తేదీలలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో కొనసాగుతాయి, ఇందులో ప్రముఖ విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు మరియు అంతర్జాతీయ వక్తలు సెషన్ అధ్యక్షులుగా, ప్యానలిస్టులుగా పాల్గొన్నారు.

## వైభవంగా గంట నవీన్ సాగర్ - మీనాక్షిల వివాహ మహోత్సవం

### వివాహానికి హాజరైన పలు రాజకీయ పార్టీల నాయకులు, బంధుమిత్రులు





నల్గొండ వార్త మిర్రర్ ప్రతినిధి : చండూరు మండలం పుల్లెంల గ్రామ వాస్తవ్యులు మాజీ ఉప సర్పంచ్ గంట రాములు సాగర్- ధనమ్మ ద్వితీయ కుమారుడు గంట నవీన్ సాగర్, బద్దుల లక్ష్మయ్య -లక్ష్మమ్మ కుమార్తె మీనాక్షి( ప్రత్యూష) వివాహ వేడుక దన్వేష్ పురం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు, ఈ వివాహ మహోత్సవానికి బంధుమిత్రులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు పోలె లోకేష్, పెసర్ల హరీష్, పోలే మహేష్, గొపిడి వెంకటరెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, మోగుదాల వెంకన్న గౌడ్, బోయినపల్లి వెంకటేష్ గౌడ్, అయితే గోని ఆంజనేయులు గౌడ్,చెడు బుద్ధి వెంకన్న శివాజీ అనిల్, పెసర్ల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన వసతిగృహ ఆశ్రమ పాఠశాలల క్రీడా ఎంపికలు

### జోనల్ స్థాయి పోటీలకు 100 మంది క్రీడాకారులు



దేవరకొండ నవంబర్ 07 వార్త మిర్రర్ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు దేవరకొండ డివిజన్ పరిధిలో గిరిజన వసతి గృహ విద్యార్థులు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు క్రీడా ఎంపికలు స్థానిక జడ్పీహెచ్ఎస్ (బాలుర) క్రీడా ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చత్రు నాయక్, ఆర్డీవో రమణారెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ ఈ క్రీడా ఎంపీ కలలో 14 ఆశ్రమ పాఠశాలలా, వసతి గృహాల విద్యార్థిని విద్యార్థులు 250 మంది పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలలో భాగంగా కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచిన 100 మంది క్రీడాకారులను ఈనెల 11వ తేదీన నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి ఆశ్రమ పాఠశాలలో జోనల్ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు.గిరిజన విద్యార్థులు క్రీడల ద్వారా గిరిజన ప్రాంతాల నుండి క్రీడా ప్రతిభను వెలికి తీసి వారికి జాతీయ స్థాయి లో ప్రోత్సాహం అందించాలన్న దృఢ సంకల్పంతో ఎంపికలు చేపట్టామని వారు తెలిపారు. ఇలాంటి క్రీడలు నిర్వహించడం వలన విద్యార్థుల్లోని ప్రత్యేక మెలకువలతో అంతర్జాతీయ స్థాయిలో రాణించవచ్చన్నారు. ప్రభుత్వం గిరిజన పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వడంతో గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన తో పాటు పాఠశాలల్లో కళాశాలలో ఇలాంటి క్రీడలకు మరింత అవకాశలు పెరుగుతాయని వారన్నారు.దేవరకొండ ఎంపీడీవో డానియల్, ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి, జిల్లా సహాయ అధికారి ఎం.శ్రీనివాస్ ఏసిఎంఓ డి వి నాయక్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎస్. మహేష్, వసతి గృహ సంక్షేమ అధికారులు, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీఈటీలు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు..

## జానపదం లో ప్రశంసా పత్రాన్నిఅందుకున్న పులికంటి భాస్కర్

### అఖిల భారత సివిల్ సర్వీస్ రాష్ట్రస్థాయి సంగీత నృత్య నాటక పోటీలలో ప్రతిభ



దేవరకొండ నవంబర్ 07 వార్త మిర్రర్ దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పులికంటి భాస్కర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అఖిల భారత సివిల్ సర్వీస్ రాష్ట్రస్థాయి సంగీత నృత్య నాటక పోటీలలో ప్రతిభ కనబరిచినందుగాను వారికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పులికంటి భాస్కర్ మాట్లాడుతూ అఖిలభారత సివిల్ సర్వీస్ రాష్ట్రస్థాయి సంగీత నృత్య నాటక పోటీలు 2025-26 సంవత్సరంలో భాగంగా ఈనెల 6, 7 తేదీలలో తెలంగాణ భాష సంస్కృతిక శాఖ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో జానపదం లో ప్రతిభ కనబరిచినందుకుగాను అదేవిధంగా శ్రోతలను అలరించినందుకుగాను ఈ ప్రతిభ ప్రశంస పత్రాన్ని అందజేశారని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మరుగున పడుతున్న జానపద గేయాలను శోధించి తెలంగాణ ప్రజలకు అందించాలన్న దృఢ సంకల్పంతో జానపద గేయాలను ఆలపిస్తున్నానని వారు తెలిపారు. జానపదం లో తెలంగాణ సంస్కృతి భాషాయాషా జీవన విధానం కళ్లకు కట్టినట్టుగా ఉంటుందని తెలంగాణలో ఒకప్పుడు జానపదానికి ప్రత్యేకమైన స్థానం ఉండేదని ఆయన తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొనడానికి ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు శ్రేయోభిలాషులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు..

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్

## పార్టీ రాష్ట్ర నాయకులు చల మల్ల కృష్ణారెడ్డి



సంస్థాన్ నారాయణపూర్ నవంబర్0 7( వార్త మిర్రర్ )చౌటుప్పల్ మండలం రాంనగర్ కి చెందిన ఊదరి పద్మ - లచ్చయ్య ఆహ్వానం మేరకు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో జరిగిన కవిత శ్రీకాంత్ వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మన ప్రియతమ నాయకులు. చలమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెక్క నర్సింహ్మాబైకనినరేందర్ యాదవ్ బిట్టు సత్యంశ్రీ రామోజీ హరి కూమార్ చిలువేరు జున్ను తదితరులు పాల్గొన్నారు